# విఫల దాంపత్యము

రచన :
జంగంపల్లి శ్రీ లక్ష్మీరాజమ్.

రాత్రి పది గంటలయింది. రావు అప్పుడే భోంచేసి, నోట్లో రెండు వక్క పలుకలు వేసుకొని గబగబా బట్ట లేసుకుంటున్నాడు. "కుసుమ", మంచములో నీరసముగా కదలి "మళ్ళీ ఎక్కడ కండీ?" అని మెల్లగా అడిగింది. ఆమె వంక చూడకుండానే తనువాచీ పెట్టుకుంటు పొడిగా "ఆఫీసు"కు అన్నాడు. రాత్రిళ్ళు కూడ ఆఫీసు పనేనా? వారం రోజుల్నుంచి రోజూ రాత్రిళ్ళు వెల్లుతున్నారుగ ...ఆమె మాట పూర్తి కాకుండానే మధ్యలో తను విరుక్కున్నాడు. ఇవ్వాళే కాదు ఇంకా నెల రోజులు దాకా ఈ పని వుంటుంది. రోజూ వెళ్ళాల్సిందే! పాపం కుసుమ మళ్ళీ మాట్లాడలేదు తన వంక చూస్తూ, ప్రక్కలోవున్న పసిపిల్లాడి మీద చెయ్యి వేసుకొని అలాగే పడుకొని వుంది. తనకు జాలేసింది. గొంతును కాస్త మృదువుగా మార్చుకొని అది కాదు కుసుమా! మా ఆఫీసులో "స్పెషల్ వర్క్" ఒకటి వచ్చింది. అది చేస్తే మనకు మూడువేలు దాకా వస్తాయి. దానితో నీకు ఒకటి "ముత్యాలహారం" చేయిద్దామని అనుకొంటున్నాను. చేయించినపుడు చూద్దాములెండి. చిక్కిపోయిన చెక్కిళ్ళ మీదకు పల్చటి నవ్వు ప్రాకింది. చేతిలో పౌడరు వేసుకొని, చెంపలకూ, మెడకూ అద్దుకొంటుంటే కుసుమ తన వంకే గోముగా చూస్తుండటం తను గ్రహింపక పోలేదు. కాసేపు నాదగ్గర కూర్చోండి. ఏవయినా కబుర్లు చెప్పండి!...ఆ గొంతులో ప్రేమ, జాలి, దిగులూ తనకు తెలుస్తూనే వున్నా తను వాటిని పట్టించుకునే స్థితిలో లేడు, భార్య మంచము వేపుకు తిరిగేడు. మంచాన్ని అతుక్కుపోయి వుంది. పీక్కుపోయిన చెంపలూ, లోపలకు పోయిన కళ్ళు, ఎముకల ప్రోగులాలావుంది పైగా వెధవ పురటీ కంపొకటి. తనకు కడుపులో దేవినట్లయింది. పైగా ప్రక్కన కూర్చొని కబుర్లు చెప్పటమా? లేదు కుసుమా, "టైం అయిపోయింది", అంటూ ఆమె మారు మాట్లాడటానికి సందు ఇవ్వకుండా గదిలోంచి బయటికి వచ్చేసాడు. చెప్పులు తొడుక్కుంటూ వుంటే తన తల్లి "మీనాక్షి" పట్టుకుంది.

ఏరా! ఈరోజు కూడ ఆఫీసు పనేనా?

నీ దారిన నీవు ఆఫీసు పనంటూ రాత్రిళ్ళు యింట్లో వుండకుండా పోతే దిక్కుదిక్కు మంటూ ఆడపీనుగులము ఇద్దరమే ఏలా వుంటాంరా?

పైగా నీ కొడుకు రాత్రిళ్ళు లేచి "నాన్నా నాన్నా" అని ఏడుస్తూ కూర్చుంటాడు. ఆమె మాట్లాడుతూనే వుంది.

తను వీధిలోకి వచ్చేశాడు.

ఆ సమయములో వీధిఅంతా నిర్మానుష్యముగా వుంది.

జనము ఒక్కొక్కరే తిరుగుతూ వున్నారు.

నెమ్మదిగా రోడ్డంటా నడుస్తూనే వున్నాడు.

సెంటరులో "స్వాలామ్" కిళ్ళీషాపు తెరిచేవుంది.

ఆ షాపులో కిళ్ళీ స్పెషల్ కిళ్ళీ కట్టించుకున్నాడు. ఘుమ ఘుమ లాడే కిళ్ళీ నములుతూ, పిల్టరు సిగరెట్టు వెలిగించి బస్టాండు వైపు నడిచాడు.

బస్టాండుకు ప్రక్కనే వున్న రెండంతస్తుల ఆర్టీసి ఆఫీసులోనే తనూ పనిచేసేది లైట్లన్నీ ఆర్పేసిన, ఆ వాచ్‌మెన్ గంగయ్య అదమరచి నిద్రపోతున్న బ్రహ్మ రాక్షసుడు లాగా వరండాలో పడి వున్నాడు. తనలో తను చిన్నగా నవ్వుకున్నాడు. అవుట్ గేట్ దగ్గర ఆటోరిక్షా పట్టుకొని, నిలబడ్డ రిక్షా సత్యంగాడు తనని చూసి పలకరింపుగా చిన్నగా నవ్వేడు. ఇంత ఆలిసం అయిందేం సార్? మీ కోసరము రెండు గంటల్నుంచి కాచున్నా? అన్నాడు.

తను మాట్లాడకుండా ఆటో ఎక్కి కూర్చొని వున్నాడు.

ఆటో ముందుకు సాగి పోతూంది.

• • •

ఈ రిక్షా సత్యంగానితో తనకు గమ్మత్తుగా పరిచయము జరిగింది.

ఆరోజు రాత్రి తను కాంతి టాకీసు ముందు నిలబడి సిగ్గరెట్టు పొగను రింగులు రింగులుగా వదులుతూ

వున్నాడు. అపుడే "ఫస్ట్ షో" వదిలారు. జనము గుంపులు గుంపులుగా బయటకు వస్తున్నారు. అందులో బయటికి వస్తున్న రక రకాల ఆడవాళ్ళను చూస్తున్నాడు తను.

వీడు ఆటోను ప్రక్కన తెచ్చి, ఏం సార్ వెళ్ళుదామా? అన్నాడు చిన్నగా నవ్వుతూ.

ఎక్కడికి? అని తను అడిగేడు.

మీ కెక్కడండి సార్! అన్నాడు.

తను ఆటో ఎక్కాడు. చాలా రోజులుగా ఈ సెంటరులోనే చూస్తున్నాను వీన్ని. ఏతయినా వెర్రి వేషాలేస్తే మళ్ళీ రేపు దొరకడూ? అని మనసులోనే అనుకుంటు చిన్నగా నవ్వుకున్నాడు.

ఆరాత్రి వాడు తీసుకెళ్ళిన చోటు మర్యాదగా, చాలా గుట్టుగా సుఖాన్ని కొనుక్కున్నాడు.

మళ్ళీ మర్నాడు తను ఆ సెంటరు కెళ్ళాడు. తనను చూసి స్నేహ పూర్వకముగా నవ్వి, ఇవ్వాళ క్రొత్త చోటు కెళ్ళుదాంరండి అన్నాడు.

వెళ్ళుతూ, వెళ్ళుతూ మధ్యలో ఏంసార్, ఆడోళ్ళు వూళ్లో లేరా? అని అడిగేడు చనువుగా.

వున్నారోయి – కాని పురుడు పోసుకున్నారు. అన్నాడు.

అట్టా చెప్పండి! లేకపోతే తమరులాంటోళ్ళు ఇట్టా రారు! నా కెరికే!

కుసుమ మొదటి సారి వాళ్ళ పుట్టింట్లోనే పురుడు పోసుకుంది. అపుడు తను ఇలాంటి వెర్రి వేషాలు వెయ్యలేదు. ఎందుకనగా పెళ్ళయిన క్రొత్త కాబట్టి తనకు కుసుమ ఇచ్చిన మధురానుభవాలను తల్చుకుంటూ, ఆమె సుందర, మనోహర రూపాన్ని మనసులో మలచుకుంటూ విరహాన్ని వోలక బోస్తూ... ప్రేమ లేఖలు రాసేవాడు.

అప్పుడప్పుడూ రాత్రిళ్ళు, సెక్సు పుస్తకాలు, తెచ్చుకొని చదువుకొంటూ సినిమాలు చూస్తూ కాలక్షేపము చేసేవాడు.

కాని ఇపుడు కుసుమ రెండవ కాన్పుకి ఇక్కడే వుండిపోవల్సి వచ్చింది.

తొమ్మిదో నెల వచ్చేదాకా రాత్రిళ్ళు కుసుమను చాలా బాధ పెట్టేవాడు.

ప్రసవించటము చాలా కష్టము అయ్యేసరికి రావుగారు కుసుమను ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేశాడు. వాళ్ళు పెద్ద ఆపరేషన్ చేసారు.

మళ్ళీ మరోజన్మ ఎత్తినట్లే! ఆర్నెల్ల వరకూ మంచము దిగకూడదు, చాలా జాగ్రత్తగా వుండాలన్నారు.

డిస్చార్జి చేసే రోజున లేడి డాక్టర్ "జ్యోతి" తనను



★

అమృతా ఫిలింసువారి

రంగుల చిత్రం

"చుట్టాలున్నారు – జాగ్రత్త"లో

ఒక దృశ్యం.

★

ప్రక్కకు పిల్చి, మీరీ ఆర్నెల్లూ ఆమె జోలికి పోకూడదు సుమా! అని గట్టిగా హెచ్చరించి, ముసి ముసిగా బోసి నవ్వు నవ్వింది.

తరువాత కొద్ది రోజులకు ఉత్తరము వ్రాసి తన తల్లి మీనాక్షిని, తనుమకు తోడుగా పిలిపించాడు.

తనుమ చాలా నీరసించి పోయింది. వొంట్లో శక్తి లేకుండా అయింది. రక్తము చాలా పోయింది వొళ్ళంతా కండతో మిసమిస లాడుతుండే తనుమ, ఎముకల గూడై పోయింది. చాలా వికారముగా తయారైంది.

ఇంకా ఆర్నెల్లూ స్త్రీ సంపర్కము లేకుండా ఏలా గడపడము? ఏలా నిగ్రహించుకోవాలి? ఈ కోర్కెను ఏలా అదుపు పెట్టుకోవాలి? వెధవ సెంటిమెంట్స కోసము మంచి యౌవ్వనాన్ని ఆర్నెల్లు ఎండ బెట్టాలా?

షీర్ నాన్సెన్స!!...

ఇలా అనుకుంటూ ఆఫీసుల్లో, బస్సుల్లోనూ సినిమా హాలు గేట్ల దగ్గర, ఆకలి చూపులు చూస్తుండగా ఈ ఆటో రిక్షా సత్యంగాడు తనని పసిగట్టేడు.

వరుసగా వారం రోజులు రాత్రిళ్ళు ఇక్కడా, అక్కడా త్రిప్పేసరికి వాడికే విసుగు పుట్టినట్లుంది.

వాడు ఒకరోజు, ఈ చిలక్కొట్టుళ్ళు ఎందుకు సార్? ఒక మంచి పిల్ల వయసులో వుంది.

ఒక వూరి గుడిసెలో హోటల్ పెట్టుకొని బ్రతుకుతోంది.

దాన్ని "రాజీ" అని పిలుస్తారు.

దానికి పెళ్ళి కాలేదు మరియు మగ దిక్కు కూడ ఎవ్వరూ లేదు, అక్కడికి వెళదాం రండి.

నెల కింతని యిచ్చేసెయ్యండి సార్ అన్నాడు.

ఏంరా! ఇలాంటి వేశ్యగత్తెలు పర్మనెంట్ గా నాకెందుకురోయి? టెంపరరీగానే పెట్టుకోండి సార్. నెలంటే నెలా, రెన్నెల్లంటే రెన్నెల్లు, మూన్నెల్లంటే మూన్నెల్లు మీ యిష్టంసార్!

అసలు మీ రొక్కసారి ఆ పిల్లను చూస్తే మీరే వదల్నంటారు అన్నాడు.

రావు సరే అన్నాడు.

నిజముగా రాజీని చూశాక అతనికి వదల బుద్ధి కాలేదు.

ఎదురుగా వున్న రాజీ వైపు తదేక దృష్టితో పరీక్షగా చూశాడు.

బ్రౌన్ కలర్ మాక్సీ తొడుక్కుంది అదే కలర్ డిజైన్ వున్న జాకెటు వేసుకుంది. ఆమె అవయవపు పొంగులు కళ్ళకు కొట్టచ్చేలాగా వున్నాయి. "మై డియర్ గ్రేట్ లేడి" అని మనసులోనే అనుకున్నాడు.

ఐదడుగుల మూడంగుళాల ఎత్తుతో పాల మీగడ వంటి వన్నెతో, చక్కటి బ్రౌన్ కలర్ జుత్తు భుజాల వరకు విరబోసుకొని వుంది. సామాన్యమైన శరీర ఛాయ బాగా మేకప్ వేసిన మోహం, పెదవులకి లిప్ స్టిక్ చిన్న ముక్కు, కళ్ళకి తీర్చి దిద్దిన కాటుకా, మోహాన గుండ్రటి బొట్టూ వున్నాయి తన అవసరానికి సరిపోతాది అని అనుకున్నాడు.

వాటిని పరీక్షగా చూస్తే ప్రతి వారికీ కలిగే భావన ఒక్కటే! ఇవ్వన్ని చూశాక రాజీని వదల బుద్ధి కాలేదు.

ఆనాటినుంచి దాని వద్దకు అలవాటు పడ్డాడు. నెలకి ఇంత అంటే, అంతతోనే ఆగి పోలేదు. అది పెట్టే షరతులకిన్నిటికీ ఒప్పుకున్నాడు. సినిమాలకనీ,


## మీ రహస్య వ్యాధులు!!

★

మీరు రహస్య వ్యాధులతో బాధపడుతూ బైట చెప్పుకొనుటకు సిగ్గుపడుతూ లోలోన భరింపరాని అవస్థలు పడుతున్నారా? చింతింప వద్దు. మాచే ఈ వ్యాధికొరకు. ప్రత్యేకంగా తయారించిన "ధాతుపుష్టి చూర్ణము" ను వాడండి. ఒక కోర్సు రూ. 20. పూర్తి కోర్సు రూ. 50. పోస్టేజి అదనము.

**Kalayan Ayurved Bhavan**

**P.O. LALBIGHA (GAYA)**

చీరెలకనీ, షాడీ, అంగా, వోనీలకని ఇవికాక మరియు స్నో, పౌడర్లు అన్నీ, తన దగ్గర డబ్బు బాగానే గుంజింది.

ఆ పిల్లదగ్గర తను పొందుతున్నదానికి ఎంత యిచ్చినా పర్వాలేదనిపించేది రావుగారికి.

ఆ దెబ్బతో అంతకు ముందున్న బ్యాంక్ బ్యాలన్సు అయిపోయింది.

తల్లి తీసుకొచ్చిన పంట డబ్బూ పోయింది.

పైగా నోట్లురాని వడ్డీలకు అప్పులు తీసుకోవల్సి వచ్చింది. ఆ అప్పులు తీర్చటానికి భార్యకు తను ఆశ పెట్టిన ముత్యాల హారము చేయించక పోగా ఆమె మెడలో వున్న బంగారు తాకట్టు క్రిందకు వెళ్ళింది. తన భార్యను కాదని కూడ ఈ చెడు అలవాట్లకు లోనయి, తన ఆస్తి నంతయు పోగొట్టుకున్నాడు. అయినా రావు బాధ పడలేదు. ఆ వగల మారి రాజీ ఇచ్చిన అనుభవాన్ని గుండెల్లో పదిలముగా దాచుకున్నాడు.

ఆ తరువాత కుసుమ చాలాసార్లు "మీ స్పెషల్ వర్కు డబ్బులు ఇంకా రాలేదేమండి"? అని అడిగేది. "వస్తాయి స్పెషల్ వర్కు చెయ్యగానే చేతిలో పోస్తారనుకుంటున్నావా"? అని చిరాకు పడేవాడు.

పాపం కుసుమ చాలా అమాయకురాలు. ఏమి అనలేక పోయేది.

పాపం కుసుమను చాలా బాధ పెట్టేవాడు. అయినా కుసుమ బాధ అనకుండా పనిచేసుక పోయేది.

ఇది జరిగి దాదాపు మూడు సంవత్సరాలు అయింది. గతము గుర్తుకొచ్చే సరికి రావుగారు చిన్నగా నవ్వుకున్నాడు.

ఇపుడా రాజీ! ఎక్కడుందో? అది ఎవరినో వెంటేసుకొని లేచి వెళ్ళి పోయిందని ఆ మధ్య ఎవరో అన్నారు.

నిజముగా అది అలాంటి ఆడదే! అని మనసులోనే అనుకొన్నాడు.

రావు ప్రక్కకు వత్తిగిల్లేసరికి తుంటీ బాధనిపించింది.

పదిహేను రోజుల క్రితము రావుగారికి కారు ఏక్సిడెంట్ అయింది. పడికాలు, తుంటెముకా, ఎడమ చెయ్యి, ఎముకా విరిగేయి.

డాక్టర్లు ఆర్నెల్లదాకా మంచములోంచి కదలటానికి వీల్లేదన్నారు.

తన భార్యను కాదని చెడు అలవాట్లకు లోనయి, నికృష్టపు పనులు చేసిన దానికి తగిన శాస్తి జరిగింది అనుకుంటూ మనసులోనే కుమిలి పోయాడు. ఇంతలో కుసుమ భోజనం కేరియర్ తీసుకొని హడావుడిగా వచ్చి పాడు సిటీ బస్సు లేటయి పోయింది. ఆలస్యమైంది "మీకు ఆకలేస్తుందా"? నొచ్చుకుంటూ అడిగింది. తను మాట్లాడలేదు. ఆమె వంకే చూస్తుండి పోయాడు. ఇపుడు కుసుమా ఆరోగ్య వంతముగా అవయవపు పొంగులతో మిస మిసలాడుతూ కనిపించింది. కాని పాపం, ఏమి చేయగలడు. కుసుమా! నేను చాలా దురదృష్టవంతుణ్ని. నేను నీకు చాలా అన్యాయం చేసాను. నన్ను క్షమించు కుసుమా, అని వాపోయాడు.

★

## — లోకంతీరు —

వ్యాపారుల జీవితం గల, గలా.
వున్నవాళ్ళ బ్రతుకు మిల, మిలా.
పేదవాళ్ళ ఆశలు వెల, వెలా.
సామాన్యుని బ్రతుకు మల, మలా.

చట్టాలు దిగుతాయి నెల, నెలా.
అలావస్తున్నాయి ఎన్నో బిల, బిలా.
అవన్నీ, వున్నవాళ్ళ పాలిట కిల, కిలా.
బీదవాళ్ళకు మాత్రం వల, వలా.

నాయకత్వానికై కోరికలు జిల, జిలా.
కోట్లకోసం వాళ్ళ బ్రతుకులు గుల, గులా.
వాళ్ళుఆడే ఆటలో సామాన్యుడు వల, వలా.
కారేను ఎడ తెగని కన్నీళ్ళు జల, జలా.

"ప్రగతి" అన్నమాట అంతా లుల, లులా
తన్నుకోక తప్పదు మరి గిల, గిలా.
గోడు పెట్టక తప్పదు విల, విలా.
"అంతం" వరకూ మన బ్రతుకులు సల, సలా.

—బచ్చు వీర్రాజు